RNI: TELTEL12349

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :1 సంచిక : 25 పేజీలు : 6 ఆదివారం28 జులై 2024

Digital Edition

# నూతన జాతీయ రహదారి

మన సాక్షి గొంతుక న్యూస్ డెస్క్



తెలంగాణ ఆంధ్రప్రదేశ్ కర్ణాటక రాష్ట్రాలను అనుసంధానం చేస్తూ నూతన జాతీయ రహదారి నిర్మించాలని కేంద్రం నిర్ణయించింది. ఈ మేరకు భవిష్యత్తులో ట్రాఫిక్ అవసరాల కోసం మరో జాతీయ రహదారి అందుబాటులోకి రానుంది. హైదరాబాద్ – బెంగళూరు మధ్య ప్రస్తుతం నాలుగు వరుసల హైవే ఉంది. అదనంగా నూతన రహదారిని నిర్మించాలని కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ నిర్ణయించింది. 'మాస్టర్ ప్లాన్ ఫర్ నేషనల్ హైవేస్ విజన్–2047'లో ఈ రహదారిని నిర్మించేందుకు ప్రణాళిక రూపొందించింది. నాగ్పూర్ – హైదరాబాద్ – బెంగళూరు నగరాల మధ్య రాకపోకలను మరింతగా పెంచాలని కేంద్రం రెండేళ్ల కిందట నిర్ణయించింది. ప్రయాణ సమయాన్ని మరింతగా తగ్గించేలా ఈ మేరకు రహదారిని అందుబాటులోకి తీసుకురావాలన్నది వ్యూహం. నాగ్పూర్ నుంచి బెంగళూరు వరకు జాతీయ రహదారి నిర్మాణానికి ఇప్పటికే టెండర్ల ప్రక్రియ పూర్తి అయింది. హైదరాబాద్ నుంచి బెంగళూరును కూడా అనుసంధానించాలని నిర్ణయించింది. అందుకోసం సవివర నివేదిక (డిటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్టు డీపీఆర్)ను రూపొందించేందుకు కసరత్తు చేపట్టింది.

# బతుకమ్మ చీరలు, గొర్రెల పంపిణీపై

# విచారణకు సిద్ధమా..

మన సాక్షి గొంతుక న్యూస్ డెస్క్



భారాస ప్రభుత్వ హయాంలో గొర్రెల పంపిణీ పథకంలో రూ.700 కోట్ల అవినీతి జరిగిందని సీఎం రేవంత్రెడ్డి ఆరోపించారు. అసెంబ్లీలో బడ్జెట్పై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. "అప్పుల లెక్కలు చెప్పిన హరీశ్రావు అమ్మకాల లెక్కలు చెప్పట్లేదు. ప్రజలు శిక్షించినా వాళ్ల ఆలోచన మారలేదు. భారాస హయాంలో రూ. లక్షల కోట్ల విలువైన ఓఆర్ఆర్ను రూ.7 వేల కోట్లకు అమ్మారు. పదేళ్లలో పాలమూరు జిల్లా ప్రాజెక్టులు పూర్తి చేయలేదు.కేసీఆర్ పాలనలో రంగారెడ్డి జిల్లాలో భూములు అమ్ముకున్నారు.. కానీ జిల్లాకు సాగునీరు ఇవ్వలేదు. ఈ ప్రాంతాన్ని ఎడారిగా మార్చారు. బతుకమ్మ చీరలు అని చెప్పి సూరత్ నుంచి కిలోల లెక్క తీసుకువచ్చి పంపిణీ చేశారు. బతుకమ్మ చీరలు, గొర్రెల పంపిణీపై విచారణకు సిద్ధంగా ఉన్నారా? సభ్యులు మాట్లాడే తప్పును సరిచేసే బాధ్యత నాకుంది. సభలో అబద్ధాలు మాట్లాడటం సరైన పద్ధతి కాదు. 2018 డిసెంబర్ లోపే విద్యుత్ మీటర్లు బిగిస్తామని కేంద్రానికి కేసీఆర్ చెప్పారు. అధికారిక లెక్కలు చూసి హరీశ్రావు స్పందించాలి" అని రేవంత్రెడ్డి తెలిపారు.

# జలపాతాలకు నో ఎంట్రీ.!

## ఎవరూ రావద్దని ఆంక్షలు..

మన సాక్షి గొంతుక న్యూస్ డెస్క్:



తెలంగాణ నయాగర బొగత జలపాతాలకు నో ఎంట్రీ బోర్డు పడింది.. ఒకవైపు జలపాతాలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి.. మరోవైపు సందర్శకులు అత్యుత్సాహంతో ప్రమాదాలు బారిన పడుతున్నారు.. విహార యాత్రలు విషాదంతం అవుతుండడంతో తాత్కాలికంగా మూసివేశారు. ములుగు జిల్లాలోని బొగత జలపాతాల వద్ద విషాద సంఘటన చోటు చేసుకుంది. ఉధృతంగా ప్రవహిస్తున్న జలపాతాల వద్ద వరదల్లో చిక్కుకొని ఓ ఇంజనీరింగ్ విద్యార్థి మృతి చెందాడు.మొత్తం ముగ్గురు వరదల్లో కొట్టుకుపోతుండగా సెక్యూరిటీ సిబ్బంది ఇద్దరిని ప్రాణాలతో కాపాడారు. తోటి స్నేహితులతో కలసి విహారయాత్రకు వచ్చిన ఆ యువకుడు మాత్రం తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయాడు..

జలపాతాల వద్ద ఎన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నా కొందరి నిర్లక్ష్యం నిండు ప్రాణాలు బలి తీసుకుంటోంది.మృతిచెందిన యువకుడు వరంగల్ లోని కాశిబుగ్గ ప్రాంతానికి చెందిన జస్వంత్ గా గుర్తించారు

# అక్బరుద్దీన్ ఓవైసీ కీ

# ఉపముఖ్యమంత్రి పదవి ఆఫర్

మన సాక్షి గొంతుక న్యూస్ డెస్క్



హైదరాబాద్ పాతబస్తీలో మెట్రో రైలు నిర్మాణాన్ని చేపడుతామని, ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసి వచ్చే అసెంబ్లీ ఎన్నికల సమయంలో చాంద్రాయణ గుట్టకు వచ్చి కాంగ్రెస్ పార్టీ కోసం ఓట్లు అడుగుతానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. అసెంబ్లీలో ఆయన మాట్లా డుతూ.. అక్బరుద్దీన్ ఒవైసీని వచ్చేసారి కొడంగల్ నుంచి పోటీ చేయించి గెలిపిస్తానని వ్యాఖ్యానిం చారు. కాంగ్రెస్ పార్టీ నుంచి ఆయనకు కొడంగల్ బీఫామ్ ఇచ్చి.. దగ్గరుండి నామినే షన్ వేయిస్తానని..గెలిపించి ఉపముఖ్యమంత్రిని చేస్తానన్నారు.కాగా,అంతకు ముందు ఎంఐఎం అక్బరుద్దీన్ అసెంబ్లీలో మాట్లాడుతూ, హైదరాబాద్లోని పాతబస్తీ ప్రాంతానికి మెట్రో రైలును విస్తరించాలని డిమాండ్ చేశారు. తమతో తొమ్మిదేళ్ల పాటు కలిసి ఉన్న కేటీఆర్ తెస్తున్నాం.. తెస్తున్నాం అంటూ కాలయాపన చేశారు తప్పా ఏనాడూ ముందడుగు వేయలేదని అసహనం వ్యక్తం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్య మంత్రిగా ఉన్న సమయంలో మెట్రో హైదరాబాద్కు మెట్రో కావాలని తానే డిమాండ్ చేసినట్లు గుర్తుచేశారు. దీని కోసం ఆనాడు ముఖ్య మంత్రితో కలిసి ఢిల్లీకి వెళ్లినట్లు తెలిపారు. చివరకు పోరాడి తీసుకొచ్చా మని.. కానీ, నా ప్రాంతం లోనే ఇప్పుడు మెట్రో సేవలు లేవు అని.. ఇంతకంటే ఘోరం మరొకటి ఉండదు అని అన్నారు.దీనిపై రేవంత్ మాట్లాడుతూ, పాతబస్తీ మెట్రో నిర్మాణానికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. దీనిని గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. మెట్రో నిర్మాణం కోసం ఎల్ అండ్ టీతో చర్చలు జరుపు తున్నట్లు చెప్పారు. హైటెక్ సిటీ నుంచి ఎయిర్పోర్ట్కు గత ప్రభుత్వం టెండర్లు పిలిచిందని మండిపడ్డారు. రియల్ ఎస్టేట్ సంస్థల భూముల ధరలను పెంచేందుకే ఆ మార్గంలో మెట్రో రైలు ప్రతిపాదించా రన్నారు.ఇప్పటికే ఫైనాన్షియల్ డిస్ట్రి క్ట్ నుంచి ఎయిర్ పోర్ట్కు మంచి రోడ్లు ఉన్నాయన్నా రు. గత ప్రభుత్వం మెట్రో అవసరం లేని మార్గాల్లో మెట్రో నిర్మాణానికి టెండర్లు పిలిచారని ఆరోపించారు. తమ ప్రభుత్వం ఎల్బీ నగర్ నుంచి ఎయిర్ పోర్టుకు మెట్రో నిర్మిస్తుందన్నారు. పాతబస్తీకి మేలు కలిగేలా చాంద్రాయణగుట్ట మీదుగా మెట్రో నిర్మాణం చేపడతా మన్నారు...

# హైదరాబాద్ లో రెండు

# రోజులు వైన్సులు బంద్

మనసాక్షి గొంతుక న్యూస్ డెస్క్




హైదరాబాద్ లో బోనాల వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి. అత్యంత వైభవంగా జరుపుకుంటున్న బోనాల పండుగ నేపథ్యంలో ఎలాంటి అల్లర్లు, అవకతవకలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యల్లో భాగంగా అధికారులు వైన్సులు మూసి వేయాలని నిర్ణయించారు.

మహంకాళీ బోనాల పండుగ ను దృష్టిలో ఉంచుకుని హైదరాబాద్ అంతటా.. నాన్ ప్రొప్రయిటరీ క్లబ్ లు, స్టార్ హెూటళ్లు, రెస్టారెంట్ లతో సహా అన్ని వైన్స్ షాపులు మూసివేయనున్నట్లు సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి చెప్పారు. ఎల్లుండి అంటే జూలై 28వ తేదీ ఉదయం 6 గంటల నుంచి రెండు రోజుల పాటు అన్ని వైన్ షాపులు మూతపడనున్నాయి.

# నంది మేడారం పంప్ హౌస్ లో మోటార్లు ఆన్

మన సాక్షి గొంతుక న్యూస్ డెస్క్



కాళేశ్వరం ప్రాజెక్ట్ లోని లింక్ –2లో ఎత్తిపోతలు మేడారం మోటర్లు ప్రారంభమయ్యాయి. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం పరిధిలోని నంది మేడారం పంప్ హౌస్లో అధికారులు మోటార్లు ఆన్ చేసి నీటిని వదిలారు.దీనిపై బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా వేదికగా ట్వీట్ చేసింది. నిన్న బిఆర్ఎస్ బృందం కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శించడంతో ప్రభుత్వం అలర్ట్ అయ్యి.. ఈరోజు ఎత్తిపోతలు ప్రారంభించారని ట్వీట్ చేసింది. ప్రపంచంలోనే అతిపెద్ద మల్టీ స్టేట్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కాళేశ్వరం.

# తెలంగాణ ప్రభుత్వం బడ్జెట్లో విద్యారంగానికి మొండి చేయి

**తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలి**

**ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఆకాష్ నాయక్ షాద్ నగర్ కార్యదర్శి**

**మన సాక్షి గొంతుక /జులై 27/రంగా రెడ్డి జిల్లా బ్యూరో**




విద్యారంగం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగానికి కేటాయించిన నిధులను చూస్తే అర్థమవుతుందని ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఆకాష్ నాయక్ అన్నారు. ఇది ముమ్మాటికి విద్యార్థి వ్యతిరేక ప్రభుత్వం మని ఆకాష్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి కేవలం 7.3 శాతం నిధులు కేటాయించడంలోనే విద్యారంగం పట్ల ప్రభుత్వం కేటాయించాల్సిన మినిమం బడ్జెట్ ను కూడా విద్యారంగని కేటాయించకపోవడంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎన్నికల మేనిఫెస్టోలో కనీసం 15 శాతం నిధులు కేటాయిస్తామని చెప్పిన కాంగ్రెస్ గత ఓటాన్ అకౌంట్ బడ్జెట్ కంటే తక్కువ కేటాయించడం దారుణం అన్నారు. యూనివర్శిటీలు అభివృద్ధి కోసం రూ.1000 కోట్లు పెండింగ్ స్కాలర్ షిప్స్ ఫీజు, రీయంబర్స్ గురించి ప్రస్తావన లేదని ఆయన విమర్శించారు. ఇంటిగ్రేటెడ్ గురకులాలు, ఇంటర్నేషనల్ పాఠశాలలు, స్వంత భవనాలకు నిధులు లేవు. ఈ నిధులు విద్యా అభివృద్ధి కోసం కాదు విద్యా దారిద్ర్యానికి దారి తీస్తుందని చెప్పారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అధిక నిధులు కేటాయించి, అభివృద్ధికి పేద విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పించాలని ఆయన కోరారు.. లేనియెడల ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తం గా ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.

# తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం నిరాశ చూపింది.

**మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.**



జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు ఇజ్జగిరి రాములు మీడియాతో మాట్లాడుతూ,దేశంలో కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలన్నిటికీ ఈ బడ్జెట్ లో అన్యాయం జరిగిందని అన్నారు, విభజన చట్టం హామీలను తప్పనిసరిగా అమలు చేయాల్సిన సందర్భంలో తెలంగాణను పట్టించుకోలేదని విమర్శించారు కేంద్ర బడ్జెట్ రాజకీయ ప్రేరేపితంగా ఉందని, ప్రజల కోసం పెట్టింది కాదని అన్నారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని మండిపడ్డారు.లోక్ సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ కూడా కేంద్ర బడ్జెట్ పై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఇది కుర్చీ బచావో బడ్జెట్ అని, కేవలం మిత్ర పక్షాలను బుజ్జగించేందుకు ఇతర రాష్ట్రాల ప్రయోజనాలను పక్కనబెట్టారని అన్నారు.సామాన్య ప్రజలకు ఎలాంటి ఉపశమనం కల్పించకుండా.. పెట్టుబడిదారులకు మాత్రమే హామీలు ఇచ్చారు, 8 ఎంపీ స్థానాలు గెలిపించిన తెలంగాణ ప్రజలకు తెలిసిందని అన్నారు, తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క సారథ్యంలో, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాలకు మేలు చేకూరేలా ఉందని, రైతులను రాజును చేయడమే లక్ష్యంగా బడ్జెట్ ప్రవేశపెట్టారని ఇది రైతు ప్రభుత్వమని అన్నారు, జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో జనగామ జిల్లాల ప్రజలకుకాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు రైతు రుణమాఫీ, రైతు బీమా, రైతులకు ఉచిత పంటల బీమా పథకం, త్వరలోనే పింఛన్ల పెంపు, రైతు భరోసా, ఇలాంటి ప్రజా పథకాలతో,ప్రజలకు మేలు జరిగిందని త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తారని అన్నారు. కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లాను మరింత అభివృద్ధి పథంలో తీసుకుపోతామని అన్నారు.

# నోట్ బుక్స్ పంపిణీ .

**మనసాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని కొడువటూరు, గ్రామంలో శ్రీ సత్య సాయి ట్రస్ట్ ఫర్ యూనివర్సల్ వెల్ఫేర్ సాయి రెడ్డి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ దబగుంటపల్లి వారు, ప్రాథమిక పాఠశాల కొడువటూర్ లోవిద్యార్థుల కోసం 430 నోట్ బుక్స్ నీ ఉచితంగా పంపిణీ చేశారు, అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులకు ఇలాంటి కార్యక్రమాలు చేయడం వల్ల విద్యను ప్రోత్సహించిన వాళ్ళమవుతామని, అన్నారు భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు, నోట్ బుక్స్ పంపిణీ చేసిన సత్య సాయి ట్రస్ట్ వారికి విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు,ఈ పంపిణీ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్,జి రాజశ్రీ, ఉపాధ్యాయులు ,యం,అంజయ్య, బి, శ్రీనివాస్, ఎస్ శరత్ అయ్యా,స్టాఫ్ విద్యార్థులు పాల్గొన్నారు,



# కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షునిగా కూరాకుల రవి

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం**



బచ్చన్నపేట మండల కేంద్రానికి చెందిన కూరాకుల రవిని కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షునిగా నియమించినట్లు ఆ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు నునావత్ సుమన్ నాయక్ తెలిపారు. శనివారం రోజున కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందించే కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా జనగామ జిల్లా ఎస్టీ సెల్ కోఆర్డినేటర్ గా కూరాకుల సుభాష్, బచ్చన్నపేట మండల ఉపాధ్యక్షులుగా మానుపాటి యాదగిరి, చావన్ రమేష్, కోఆర్డినేటర్లుగా ఉపేందర్, రాంనర్సయ్య ,నర్సింలు ,నెంబర్లుగా లక్ష్మణ్, రమేష్ ,హరికృష్ణ లను నియామక పత్రాన్ని అందజేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కార్యక్రమంలో చురుకైన వ్యక్తిగా కొనసాగినందున అతని గుర్తించి ఎస్టీ సెల్ మండల అధ్యక్ష పదవిని కట్టబెడుతున్నామని అన్నారు. పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు నూతన ఎస్టి సెల్ మండల అధ్యక్షుడు కూరాకుల రవి మాట్లాడుతూ పార్టీ ప్రవేశపెట్టిన ప్రతి కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. కార్యకర్తల అభివృద్ధి కోసం మరియు కార్యకర్తలకు ఏదైనా సమస్య ఉంటే పరిష్కారం అయ్యేంతవరకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో అందరు కలుపుకొని ముందు పోయి పార్టీ అభివృద్ధికి సేవ చేస్తారని తెలిపారు. నా నియమకానికి సహకరించిన, ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. ఈ సందర్భంగా మాసాపేట రవీందర్ రెడ్డి ,జిల్లా సందీప్, అల్వాల ఎల్లయ్య, చెరుకూరి శ్రీనివాస్ ,గ్రామ శాఖ అధ్యక్షులు నిమ్మ కరుణాకర్ రెడ్డి ,దాసరి శ్రీనివాస్ రెడ్డి , జంగిలి స్వామి, హరికృష్ణ, అశోకు, కొండయ్య, జంగిటి సిద్ధులు, తదితరులు పాల్గొన్నారు.

# నీలమ్మ గారి వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం

**ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యుడు అన్నెపు ప్రభు**

**ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు**

**మన సాక్షి గొంతుక /తెలంగాణ బ్యూరో**

శంషాబాద్ పట్టణంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యుడు అన్నెపు ప్రభు అమ్మ నీలమ్మ గారి వర్ధంతి సందర్భంగా ఆమె పేరుతో అంబేద్కర్ విగ్రహం దగ్గర 2000 మంది కార్మికులకు ఉచిత భోజన ప్యాకెట్లు అందజేశారుఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు పాల్గొని కార్మికులకు అందజేశారు, ఈ సందర్భంగా పర్వతాలు మాట్లాడుతూ అన్నదానం పరబ్రహ్మస్వరూపమని, ఎన్ని దానాలు చేసినా కానీ ఇంకా ఇంకా కావాలి అంటారు. అన్నదానంలో స్వీకరించిన వారు చాలు అని దీవిస్తారు అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి నర్రగిరి ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యుడు అన్నెపు ప్రభు,లింగాల,అరుణ్,శైలేందర్, శ్రీను,చారి, ప్రశాంత్, రాజు, ఉదయ్, అంబటి సురేష్,శ్రీను మెరుగు సతీష్,బడుగు లింగం, రాజేష్,కుమార్, ప్రభాకర్, లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు







# నారి శక్తి పురస్కారం అందుకున్న ఉత్తమ మహిళలు

జులై 27 మన సాక్షి గొంతుక

ఆత్మకూరు (ఎం) మండల కేంద్రానికి చెందిన తవిటి స్వప్న వెంకటేశ్వర్లు, మోటకొండూరు మండలానికి చెందిన శశిధర్ రెడ్డి ఫౌండేషన్ చైర్మన్ కంది చంద్రకళా రెడ్డి,ఆత్మకూరు మండలానికి చెందిన పాశం శ్యామల లింగారెడ్డి,మోటకొండూరు మండలానికి చెందిన నూనె ముంతల పద్మ సంతోష్,గత కొన్ని సంవత్సరాలుగా మహిళా సంఘాలకు ఉత్తమ సేవలు అందిస్తున్నందుకు గాను హైదరాబాదులోని సుప్రభాత్ హోటల్ హబ్సిగూడ లో శ్రీ ప్రగతి ఫౌండేషన్,వల్లూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురుపూజ మహోత్సవ అవార్డు కార్యక్రమంలో బాగంగా నారి శక్తి పురస్కారం సినీ ప్రముఖులు దొరై స్వామి,సినీ హీరోయిన్ వాన్య అగర్వాల్, చిక్కడపల్లి సీఐ సీతయ్య,వి ఆర్ శ్రీనివాస రావు,మధుకర్ గౌడ్ ల చేతుల మీదుగా అందుకున్నారు.ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలు మాట్లాడుతూ ప్రభుత్వాలు మహిళలు ఎన్ని అవకాశాలు కల్పిస్తున్న కూడా వాటిని వినియోగించుకోవడం మహిళలు వెనుకబడుతూనే ఉన్నారు అని అన్నారు,మహిళలు అన్ని రంగాల్లో ఎదగాలని ఆకాంక్షించారు. మహిళలు ఆర్థికంగా సామాజికంగా ఎదిగేందుకు మా మహిళా సంఘాలు నిరంతరం వారికి చైతన్య పరచడానికి కృషి చేస్తున్నాయని అన్నారు.మా సేవలకు గుర్తించి పురస్కారం అందించిన వల్లూరి,ప్రగతి ఫౌండేషన్ చైర్మన్ లకు,నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.రానున్న రోజుల్లో మరింత ఉత్సాహంగా మా బాధ్యతలు నెరవేరుస్తనని తెలిపారు.



# రాష్ట్ర బడ్జెట్లో జనగామ నియోజకవర్గంపై సవతి తల్లి ప్రేమ

## జనగామ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులుబెజాడి బీరప్ప.

మనసాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.



బచ్చన్నపేట మండల కేంద్రంలో బిజెపి నాయకులు బేజాడి బీరప్పమీడియా సమావేశంలో మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్లో జనగామ నియోజకవర్గానికి కానీ జిల్లాకు కానీ ఇచ్చిన నిధులు ఏమీ లేవు, అని జనగామ ప్రాంత నిరుద్యోగ యువత ఇండస్ట్రియల్ కారిడార్ వస్తుందని ఆశించారు, పరిశ్రమల స్థాపనకు అన్ని వనరులు ఉన్నా జనగామ జిల్లాను విస్మరించారు అని,జనగామను పర్యాటకంగా పారిశ్రామికంగా అభివృద్ధి చేయాల్సి ఉన్నా కూడా పట్టించుకున్న పాపాన పోలేదు, ఇక్కడి స్థానిక ఎమ్మెల్యేకు ఇక్కడి ప్రజలపై ప్రేమ లేదు, కాంగ్రెస్ బిఆర్ఎస్ ఆధిపత్య రాజకీయ పోరు వలన జనగామ ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారు.

కేంద్రం బడ్జెట్లో ఏమిచ్చిందని మాట్లాడుతున్న వారు వాస్తవ విషయాలను తెలుసుకుని మాట్లాడాలి

గుండు సున్నా ఇచ్చిందని మాట్లాడుతున్న విలువ 1,50,000 కోట్లకు ఉంటుంది,గ్రామాలలో ఉపాధి హామీ పైసలు గ్రామం మరియు పట్టణాల్లో ఇందిరమ్మ ఇళ్లల్లో ఉన్న ఆవాస్ యోజన పైసలు పేద ప్రజలకు ఆయుష్మాన్ భారత్ కార్డు ద్వారా పది లక్షల రూపాయల ఉచిత వైద్యము తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న జాతీయ రహదారుల నిర్మాణం, సమ్మక్క సారలమ్మ పేరు మీద గిరిజన యూనివర్సిటీ, పంట నష్టపరియాల అసలు బీమా యోజన, సడక్ యోజన నిధులు, గ్రామాల అభివృద్ధి కోసం ప్రతినెల కేంద్ర ప్రభుత్వం నిధులు, గ్రామాలు కానీ ,పట్టణాలు గానీ, అభివృద్ధి చెందాయి అంటే కేంద్ర ఆర్థిక సంస్థ నరేంద్ర మోడీ ఇచ్చే పైసల తోటి అనే విషయాన్ని మరవద్దు, కాంగ్రెస్ , బిఆర్ఎస్ పార్టీలు గొల్ల కురుమలకు క్షమాపణలు చెప్పాలి డీడీలు కట్టించుకుని చెప్పా పెట్టకుండా గొర్రెల పథకాన్ని రద్దు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గ్రామాలలో నిలదీయాలి, అన్నారు, ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చిలుముల నరేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు పెండం నాగేష్, సందెల రాములు, జిల్లా నాయకులు సద్ది సోమిరెడ్డి, జూకంటి గణేష్, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు సురేష్ బాబు, నరేష్, సాయి, తేజ,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## మన తెలంగాణ సాంప్రదాయం లో బాగంలో ఆషాఢ మాసం సందర్భంగా సేజ్ హై స్కూల్(సి.బి.ఎస్.ఇ) యశ్వంతపురం జనగామ నందు స్కూల్ ప్రిన్సిపాల్ రోహన్ రెడ్డి ఆధ్వర్యంలో బోనాలను పోతరాజు వేషధారణతో స్థానిక యశ్వంతపురంలో ఉన్న ఎల్లమ్మ దేవాలయంలో సమర్పించడం జరుగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:




# జిల్లాస్థాయి విద్య, వైజ్ఞానిక శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని కరపత్రం విడుదల

మన సాక్షి గొంతుక, జూలై 27. (చెన్నూర్)



విద్య రంగ సమస్యలను పరిష్కరించాలని సంక్షేమ హాస్టల్ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ...2024–ఆగస్ట్ 7, 8వ తేదీలలో మంచిర్యాల జిల్లా విద్య వైజ్ఞానిక శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుంది.ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదునూరి అభినవ్ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ కేజీ టు పీజీ వరకు ఉచిత విద్య సంక్షేమమే తమ ధ్యేయ్యంగా ప్రకటించింది,కానీ గతంలో 10ఏండ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం,కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 7నెలాలు అవుతున్న సంక్షేమ హాస్టల్స్ విద్యార్థులు సమస్యలు పరిష్కరించలేదు.రోజురోజుకు నిత్యవసర ధరలు మాత్రం ఆకాశాన్ని అంటుతున్నాయి కానీ పేద విద్యార్థులకు పెరుగుతున్న ధరలకు అనుకూలంగా మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచడం లేదు. నేడు జిల్లాలో ఉన్న హాస్టల్ సమస్యలకు నిలయలుగా మారాయి. ప్రభుత్వ విద్యా సంస్థలను మరింత దారుణంగా తయారు చేస్తున్నారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో కనీసలు వసతులు కూడా లేవు.జిల్లాలో కొత్తగా ప్రారంభించిన గురుకులాలకు ఇప్పటివరకు సొంత భవనాలు నిర్మించలేదు.అద్దె భవనాలలో ఆరకోర వసతులతో నడుస్తున్నాయి. కాళి హాస్టల్ కి కూడా సొంత భవనాలు లేక అద్దె భవనాలలో అరకోర సౌకర్యాలతో నడుస్తున్నాయి. కొన్నింటిలో ఉపాధ్యాయులు,లెక్చరర్స్,రెగ్యులర్ వార్డెన్స్ కూడా లేని పరిస్థితి. వందల సంఖ్యలో టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. మరోపక్క తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వలు విద్యను బలోపేతం చేస్తామని మాట్లాడడం సిగ్గుచేటు...విద్యా వ్యవస్థ రాష్ట్ర ప్రభుత్వాలు ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయో తెలుస్తోంది.రాష్ట్రంలోని విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే విధంగా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని %ూఖీ×% డిమాండ్ చేస్తుంది.జిల్లా వ్యాప్తంగా ఉన్న గురుకులాల అద్దె భవనాలలో కొనసాగుతున్నాయి మరియు కేజీబీవీ కాలేజీ హాస్టల్స్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ హాస్టల్స్ జిల్లాలో ఉన్నాయి వీటిలో సుమారు లక్షల మంది విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ హాస్టల్ కి ఇస్తున్న సన్న బియ్యం మిల్లలు వద్దనే %ఖ+% రూ. 32/– చొప్పున కొనుగోలు చేసి హాస్టల్స్ కు %ఖ+% రూ.1/– చొప్పున ఇస్తుంది. కానీ దొడ్డు బియ్యాన్ని రీసైకిల్ చేసి మిల్లర్లు బియ్యాన్ని సరఫరా చేస్తున్నారు. దాని ఫలితంగా విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందడం లేదు. శారీరకంగా ఎదగాల్సిన వయసులోనే బలహీనంగా తయారవుతున్నారు. 5వ తరగతి నుండి 7వ తరగతి వరకు ఒక్కో విద్యార్థికి రోజుకి 34.54/–రూ.లు,8వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఒక్కో విద్యార్థికి 36.67/–రూ.లు ఇస్తున్నది. ప్రభుత్వం ఇస్తున్న మిస్ చార్జీలు సరిపోవడం లేదు, అందులో భాగంగా వందల కోట్ల దోపిడీ చేస్తున్నారు. కాబట్టి తక్షణమే ప్రభుత్వం సమస్యను గుర్తించి హాస్టల్స్ లో అన్ని సౌకర్యాలు అందే విధంగా నిర్దిష్ట ప్రణాళికను రూపొందించాలని కోరుతున్నాము. ప్రతి హాస్టల్లో నెలకు రెండుసార్లు వైద్య పరీక్షలు నిర్వహించాలని %+ూ% నెం:1126 స్పష్టంగా చెప్తున్నా, మెడికల్ కిట్ సరఫరా చేయాలని ఉన్న అందించడం లేదు. దాని మూలంగా విష జ్వరాలు,అనారోగ్య బారిన పడి విద్యార్థులు చనిపోతున్నారు. పాఠశాలలు ప్రారంభం అయ్యే నేటికీ రెండు నెలలు కలుస్తున్న విద్యార్థులకు నోట్ బుక్స్,పెట్టెలు, ప్లేట్స్,దుప్పట్లు,యూనిఫామ్స్ అందించడం లేదు. దీని మూలంగా డ్రాప్స్ అంటే పెరుగుతుంది. చాలా హాస్టల్ భవనాలు శిథిలావస్థలో ఉన్నాయి. అలాంటి వాడికి నూతన శాశ్వత భవనాలను ఏర్పాటు చేయాలని %ూఖీ×% డిమాండ్ చేస్తుంది.ఈ విధంగా జిల్లాకు సంబందించి చెన్నూర్ ఇంచార్జి నాగరాజు మాట్లాడుతూ...మంచిర్యాల జిల్లా ప్రభుత్వ విద్యాసంస్థలు సుమారు 3 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. కానీ కనీస అవసరాలను మంచి మీరు,మరుగుదొడ్లు,మూత్రశాలలో ఆట స్థలాలు,క్లాస్ రూమ్ లు, ఫర్నిచర్ లేవు. అదేవిధంగా ఉపాధ్యాయులు లెక్చరర్లు వార్డెన్స్ కూడా లేని పరిస్థితి. చాలా వరకు శాశ్వత భవనాలు కూడా లేవు.కాంట్రాక్టు,ఔట్సోర్సింగ్ పద్ధతిపై విద్య బోధన నడుస్తుంది. విద్యార్థులు మాత్రం ఎన్ని అవంతరాలు ఉన్న మెరుగైన భవిష్యత్తు కోసం అరకొర వసతుల మధ్య చదువుకుంటున్నారు. స్కాలర్షిప్,ఫీజు రియంబర్స్మెంట్స్ చెల్లించడంలో రాష్ట్ర ప్రభుత్వలు పూర్తిగా విఫలం అవుతుంది దీనివల్ల వృత్తి విద్యలో చదువుకునే విద్యార్థులు జీవితాశయం కలగానే మిగిలిపోతుంది. అందువల్ల ప్రభుత్వం విద్య మీద దృష్టి పెట్టి ప్రభుత్వ విద్యను బలోపేతం చేస్తే, పేద మధ్యతరగతి విద్యార్థుల జీవితాశయాలను సహకారం చేయాలని %ూఖీ×% మంచిర్యాల జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుంది.విద్యా అభివృద్ధికై ఉద్యమాలను నిర్మిద్దాం, అధ్యయనం–పోరాటం, చదువుతూ పోరాడు–చదువుకై పోరాడు అనే నినాదంతో శాస్త్రీయ విద్య కై విద్యారంగ సమస్యల పరిష్కారం కొరకై మంచిర్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించే విద్య,వైజ్ఞానిక శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్–%ఔూఖీ×ఔ% మంచిర్యాల జిల్లా కమిటీ కోరుతుంది.మంచిర్యాల జిల్లాలోని విద్యా రంగంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని మరియు జిల్లాలోని విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వాన్ని %ూఖీ×% పాలు డిమాండ్స్ కోరుతుంది.ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా కమిటీ సభ్యులు లక్ష్మణ్, అరవింద్ రెడ్డి చెన్నూర్ పట్టణ నాయకులు సాయికిరణ్, సాయికుమార్, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

# సి.పి.ఆర్.చేసే విధానంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

## జడ్పి సి.ఈ.ఓ.అనిల్ కుమార్

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ(జూలై 27):



హఠాత్తుగా గుండె పోటు సంభవించడం తో ఆకస్మికంగా ఎంతో విలువైన ప్రాణాలు కోల్పోతున్నారని,అలాంటి వారికి సి.పి.ఆర్.చేసి రక్షించ వచ్చని జడ్పి సి.ఈ.ఓ.అనిల్ కుమార్ తెలిపారు.శనివారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బందికి సీపీఆర్ విధానం పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ అవగాహన కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి సి.పి.ఆర్.విధానం పై వైద్యులచే శిక్షణ ఇప్పించారు.అనంతరం జడ్పి సి.ఈ.ఓ.మాట్లాడుతూ హఠాత్తుగా గుండెపోటు రావడంతో పడిపోయిన వారికి సి.పి.ఆర్.ప్రాథమిక చికిత్స లా పనిచేస్తుందని ప్రాణాలను రక్షించిన వారు అవుతారన్నారు.అందుకోసం సి.పి.ఆర్.విధానం ను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకుపోవాలని,ఆసక్తి ఉన్నవారికి అవగాహన పరచాలన్నారు.తదనంతరం దగ్గర లో ఉన్న హాస్పిటల్ కు తరలించి పూర్తి స్థాయిలో వైద్య చికిత్స అందించడం ద్వారా విలువైన ప్రాణాలను రక్షించడం తో పాటు ప్రాణ దాత గా నిలుస్తారన్నారు.డాక్టర్ లు ఆశ కార్యకర్తలకు సి.పి.ఆర్.విధానం పై శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి వినోద్ కుమార్,డాక్టర్ లు,వైద్య సిబ్బంది,ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటడమే కాదు........ సంరక్షణ కూడా ప్రతి ఒక్కరి బాధ్యత

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)పింకేష్ కుమార్

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:




మొక్కలు నాటడమే కాదు.. వాటి సంరక్షణ కూడా ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ అన్నారు.శనివారం నాడు జిల్లాలోని లింగాల ఘనపురం మండలంలోని కళ్లెం గ్రామ పంచాయతీ పరిధిలో గల టెక్స్ టైల్ పార్కుల్లో వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ చెట్లతోనే మానవ మనుగడ సాధ్యమవుతుందని,మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు.మొక్కలు నాటడం వల్లే వర్షాలు విరివిగా కురుస్తాయని, దీంతో భూగర్భ జలాలు కూడా పెరిగి రైతులు పంటలు పండించుకోవడానికి నీటి కొరత లేకుండా ఉంటుందన్నారు.అదే విధంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ మొగులప్ప,ఉద్యాన వన శాఖ అధికారిణి కెఆర్.లత,సంబంధిత అధికారులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన జనగామ జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపికలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

స్థానిక మినీ స్టేడియం ధర్మకంచలో అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జనగామ జిల్లాస్థాయి అథెటిక్స్ ఎంపికలు శనివారం జరిగాయని జనగామ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి మనోజ్ కుమార్ తెలియజేశారు.ఈ జిల్లా స్థాయి ఎంపికలలో జిల్లా నలుమూలలనుండి దాదాపు 200 మంది బాల బాలికలు పాల్గొన్నారు.రాష్ట్రస్థాయి ఎంపికలకు జనగామ జిల్లా నుండి 20 మంది క్రీడాకారులు వివిధ క్రీడాంశాల్లో ఎంపికైనారు.ఎంపికైన క్రీడాకారులు ఆగస్టు ఏడవ తారీఖున సరూర్ నగర్ స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి అథెటిక్స్ పోటీలలో పాల్గొంటారని తెలియజేశారు.ఈ ఎంపికలలో జనగామ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కోశాధికారి ఆవుల అశోక్,కిష్టయ్య,హనుమంతరావు, రవీంద్ర ప్రసాద్,సైదులు,వంశీకృష్ణ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి పరిరక్షణ కై బస్సు యాత్ర వాల్ పోస్టర్ ఆవిష్కరణ

మన సాక్షి గొంతుక, జూలై 27.(చెన్నూర్)




బీజేపీ,మోడీ ప్రభుత్వం బొగ్గు బ్లాక్ లను వేలం పాట పేరుతో ప్రయివేట్ సంస్థలకుఇవ్వాలని నిర్ణయం చేసింది.మంచిర్యాల జిల్లాలోని శ్రావణ పల్లి బొగ్గు బ్లాక్ ను కూడవేలం పాటలో పెట్టారు.దీనివలన మన తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణిని క్రమ క్రమంగా ప్రయివేటికరణ చెయ్యడం కోసం ప్రయత్నం చేస్తున్నారు.బీజేపీ నిర్ణయానికి అనుకులంగనే కాంగ్రెస్, బిఆర్ఎస్ వ్యవరిస్తున్నాయి.దీన్ని త్రిప్పికొట్టవల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉన్నది.సింగరేణి సంస్థను కాపాడుకోవడం కోసంసిపిఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్వర్యంలో 2024 జూలై 29 నుంచి ఆగస్టు 05 వరకు సింగరేణి పరిరక్షణ బస్సు యాత్ర వాల్ పోస్టర్ సిపిఎం నాయకులు ఆవిష్కరించడం జరిగింది.ఈ యాత్రకు ముఖ్యఅతిథిగా కామ్రేడ్ తమ్మినేని వీరభద్రం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి కారు హాజరవుతారు.యాత్ర బృందం కా.%ూ%.వీరయ్య సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు,కా,భూపాల్,కా.పి.అశయ్య సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు. హాజరవుతారు. యాత్రకు సంబంధించి వాల్ పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. కావున వామపక్ష సంఘాలు, అభ్యుదయవాదులు,మేధావులు,సామాజిక సంఘాల నేతలు, రైతులు,కూలీలు, కార్మికులు, హాజరై విజయవంతం కావాలని కోరుతున్నాం ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సిడం సమ్మక్క బోల్ల సరిత,కరీం పాల్గొన్నారు.

## శ్రీనిధి ద్వారా పాడి గేదెల పదకంను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలి

మన సాక్షి గొంతుక ప్రతినిధి/స్టేషన్ ఘనపూర్
:



స్టేషన్ ఘనపురం పాలశీతలీకరణ కేంద్రంను నూతనంగా వచ్చిన జనగాం జిల్లా డైరెక్టర్ సత్యనారాయణ యాదవ్ డైరిని సందర్శించిన సందర్భంగా వారికి ఘనంగా సన్మానం చేశారు.అనంతరం సత్యనారాయణ యాదవ్ మాట్లాడుతూ విజయడైరికి పాలు పోసే పాడిరైతులకు శ్రీనిధి ధ్వారా మహిళ సంఘాలలో ఉన్న మహిళలకు ప్రభుత్వం ద్వారా రెండు పాడిగేదలను పంపిణి చేయుటకు జిల్లా కలెక్టర్ కృషి చేస్తున్నారని,కావున జిల్లాలోని విజయడైరికి పాలు పోసే పాడిరైతులు అట్టి పథకంను స్వదినియోగం చేసుకోవాలన్నారు.పాల బిల్లుల సమస్య అతిత్వరలోనే పరిష్కారం అవుతుంది,పాడిరైతులు ఎవరు అందోళన చెందవద్దు అని పాడిరైతులకు చెందలసిన సబ్సిడీలు అన్ని అందేలా చర్యలు తీసుకోకుంటామన్నారు.పాడిరైతులు లోన్స్ లో బర్రెలు( గేదెలు)తీసుకునేందుకు ప్రయత్నం చేయాలని,పాడిరైతులకు గేదే పాలతో ఎక్కువగా ఖర్చులు లేకుండా తక్కువ ఖర్చులతో లాభాలు పోందోచ్చు అని అన్నారు.ఈ కార్యక్రమంలో సాదం రమేష్,కుమారస్వామి,జిల్లా మేనేజర్ హరికృష్ణ,మేనేజర్ శివప్రసాద్,ఘనపూర్ మేనేజర్ జి.లింగారెడ్డి,ఉదయ్,నీల రామన్న,ఉదయ్ పాల్గొన్నారు.